నేలను కాపాడుకుందాం..

- అప్పుడే ప్రకృతి, మానవుల మనుగడ బాగుంటది..
- రసాయన ఎరువులను తగ్గించి.. సేంద్రియ ఎరువులు వాడాలి
- అబర్న్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎంఎస్ రెడ్డి

'నేల ఆరోగ్యం 'అనే అంశంపై మాట్లాడుతున్న అమెరికా అబర్న్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎంఎస్ రెడ్డి

వ్యవసాయ యూనివర్సిటీ,(హైదరాబాద్)మార్చి 17 : నేలను కాపాడితేనే ప్రకృతి మనుగడ ఉంటుందని, ప్రధానంగా మానవుడు నే లను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంద ని అమెరికా అబర్న్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎంఎస్ రెడ్డి అన్నారు. సోమవారం గెస్ట్ లెక్చరర్స్ విద్యార్థులను ఉద్దేశించి .. 'నేల ఆరోగ్యం 'అనే అంశంపై ఆయన మాట్లాడుతూ.. రా నున్న రోజుల్లో నేలను కాపాడుకుంటేనే మానవుల ఆరోగ్యం బాగుంటుందని, భూమిలో ఉండే సేంద్రియ కార్బన్‌తో పాటుగా, మేలు చేసే సూక్ష్మజీవుల సంతతిని పెంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేలకు హా నిచేసే వాటిని వాడకూడదని సూచించారు. మొక్కలు పెంచడం మరింత పెర గాలని, పరిశ్రమల పొల్యూషన్‌ను అరికట్టాలని అన్నా రు. సాగులో భారత్‌లో ఉన్న వనరులు ఎక్క డా లేవన్నారు. దేశంలో ప్రధానంగా ఎర్ర, నల్లరేగడు, ఇసుక సారవంతమైన నేలలు అధికంగా ఉన్నాయని, వర్షాధారం ద్వారా సమీపం లోని ఆకులు అటవీ సంపద నీటిలో కలిసి వచ్చే వండు మట్టి వంటివి పెరగడం వల్ల నేల ఆరోగ్యంగా ఉంటుందని ఆయన సూచించా రు. వ్యవసాయ పొలాల్లో సేంద్రియ ఎరువుల వాడకం పెరగడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని అన్నారు. వాణిజ్య పంటలైన పత్తి , తదితర పంటల కోసం అనేక రసా యన ఎరువు లు వాడడం సరికాదన్నారు. నేలను ఎంత కాపా డుకుంటే సమాజం ప్రకృతి మనుగడ అంత బాగుంటుందని అన్నారు. తెలంగాణ లో వ్యవసాయానికి అనుగుణంగా నేలలు ఇప్పటికీ అధికంగానే ఉన్నాయని, వాటిని సాగులోకి తీసుకు వస్తే అధిక లాభాలు పొందవచ్చు అన్నారు. రసాయన ఎరువు లను తగ్గిం చి సేంద్రియ ఎరువులను వాడాలన్నారు. వ్యవ సాయ శాస్త్రవేత్తలు అధికారుల సూచనల మేరకు వివిధ పంట లను సాగుచేసి అధిక ది గుబడులు, లాభాలు పొందాలని అన్నారు. భూమిలో ఉండే సేంద్రియ కార్బన్‌తో పాటు గా, మేలు చేసే సూక్ష్మజీవుల సంతతిని పెంచుకోవాలని అన్నారు. తక్కువ కాలంలో ఎక్కువగా దిగుబడులను వచ్చే మేలైన రకా లను, శాస్త్ర సాంకేతిక రంగాలను ఉపయోగించు కుంటూ రైతులు సాగు చేయాలని ఆయన సూచించారు. కార్యక్ర మంలో డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ ఝాన్సీ రాణి , డైరెక్టర్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాములు, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డాక్టర్ న రేందర్‌రెడ్డి, యూనివర్సిటీ హెడ్ ప్లాంట్ పెథాలజీ డాక్టర్ సుధాకర్, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ త్రివేణి , వ్యవసాయ కళాశాల రీసెర్చ్ స్కాలర్స్ విద్యా ర్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

'పది' పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి..

జూబ్లీహిల్స్, మార్చి 17: పది పరీక్షల కు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఖైర తాబాద్ జోన్‌లో 35 పరీక్షా కేంద్రాల్లో 8,133 మంది విద్యార్థులు పరీక్షలు రా యనున్నారు. ఇందులో 30 ప్రభుత్వ పాఠశాలలు, విద్యా సంస్థల నుంచి 2003 మంది విద్యార్థులు.. ప్రైవేట్ పాఠ శాలల నుంచి 6130 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఈ నెల 21 నుంచి పరీక్షలు ప్రారంభం కానుండ గా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నా రు. సోమవారం పోలీస్ స్టేషన్‌లకు ప్రశ్నా పత్రాలు చేరుకున్నాయి. శుక్రవారం 9:30 నుంచి 12:30 గంటల వరకు పరీ క్షలు జరగనుండగా అదేరోజు తెల్లవారు జామున పోలీస్ స్టేషన్ నుంచి కస్టోడియ న్ సమక్షంలో పటిష్ట భద్రత మధ్య పరీక్షా కేంద్రాలకు పేపర్‌లు తరలించనున్నారు. ప్రశ్నా పత్రాలను సీసీ కెమెరాల నిఘా లో ఉంచనున్నారు. అన్ని కేంద్రాల్లో వి ద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేం దుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశా రు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అ మలులో ఉంటుందని ఖైరతాబాద్ జోన్ డిప్యూటీ డీఈవో శామ్యూల్ రాజ్ తెలి పారు. పరీక్షల నిర్వహణకు ప్రభుత్వం పోలీస్ అధికారులను, సర్కిల్.. రూట్ అధికారులు, కస్టోడియన్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్‌తో పాటు సిట్టింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

హైడ్రా కూల్చివేతలు

బండ్లగూడ, మార్చి 17: కాలనీల మధ్య అడ్డుగా ఉన్న గోడను హైడ్రా అధి కారులు స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి కూ ల్చివేశారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఫార్చ్యూన్ మేడ్ హౌస్ కాలనీ, హర్షిత కాలనీకి మధ్యలో ఉన్న అడ్డుగోడను తొలగించాలని స్థానిక కాలనీవాసులు హైడ్రాకు ఫిర్యాదు చేశా రు. ఈ మేరకు సోమవారం ఉదయం కా ర్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులతో క లిసి రోడ్డు మధ్యలో ఉన్న గోడను తొల గించారు. దీంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ పాఠశాలకు సామగ్రి అందజేత

పెద్దగోల్కొండ ప్రభుత్వ పాఠశాలకు సామగ్రిని అందజేసిన శ్రీశైలం ముదిరాజ్

శంషాబాద్ రూరల్, మార్చి 17: ప్రభుత్వ పాఠశాలకు వివిధ సామగ్రిని అంద జేసినట్లు వార్డు మాజీ సభ్యుడు, పాఠశాల పూర్వ వి ద్యార్థి బోయిని శ్రీశైలం ముదిరాజ్ తెలిపా రు. సోమవారం శంషాబాద్ మండలం పెద్దగోల్కొండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులు వివిధ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలుసుకున్న శ్రీశైలం ముదిరాజ్ తన స్వంత ఖర్చులతో వాటర్ ట్యాంకుతో పాటు కుర్చీలు, ప్రతి విద్యార్థికి వాటర్ బాటిల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు సమ స్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుసుకొని సామగ్రిని అందజేసినట్లు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి సమ స్యలు ఉన్నా తమదృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు చదువులో రాణించి మంచిపేరు తీసుకురావాలని కోరారు. పాఠశాల హెచ్ఎం లావణ్య మాట్లాడుతూ.. పాఠశాల బలోపేతం కోసం దాతల సహకారం అవసరమని తెలి పారు. కార్యక్రమంలో నాయకులు పాండురంగారెడ్డి, నర్సింహ, బండారు శేఖర్, శ్రీనివాస్, నీరటి రవి, శ్రీనివాస్, రాజేందర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

'వాసవి' లో సోలార్ ప్లాంట్ ప్రారంభం

ఖైరతాబాద్, మార్చి 17: ఖైరతాబాద్‌లోని వాసవి సేవా కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్‌ను వాసవి గ్రూప్ చైర్మన్ అండ్ మేనిజింగ్ డైరెక్టర్ యర్రం విజయ్‌కు మార్, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం బీటెక్, బీఫార్మా, ఎంబీబీఎస్, బీడీఎస్, ఎంటెక్, ఎంబీఏ చదువుతున్న 180 మంది పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉపకారవేతనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి సేవా కేంద్రం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమేశ్, ప్రభాకర్, కోశాధికారి నరేంద్ర కుమార్, పూర్వా ధ్యక్షులు రవికుమార్, జీవితకాలపు ముఖ్య సలహాదారులు మల్లికార్జున్, రాజశేఖర్ గుప్తా, సోలార్ కమిటీ, ఎడ్యుకేషనల్ స్కాలర్షిప్ కమిటీ చైర్మన్లు శంకర్, డాక్టర్ చల్లా పాండు, సోలార్ ప్లాంట్ దాతలు ఉప్పల వెంకటేశ్, పలభట్ల ఆనంద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

హిమాయత్‌నగర్ డివిజన్‌కు చెందిన లబ్ధిదారులకు మంజూరైన 9 మందికి కల్యాణ లక్ష్మి, పది మందికి షాదీ ముబారక్ చెక్కులను సోమవారం ఆదర్శనగర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో అందజేస్తున్న నాంపల్లి తహసీల్దార్ ఎం.ప్రేమ్ కుమార్, స్థానిక కార్పొ రేటర్ మహాలక్ష్మి – హిమాయత్ నగర్

పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పనిచేయాలి

కార్తిక్‌రెడ్డిని కలిసిన శంషాబాద్ బీఆర్ఎస్ నాయకుడు జయసింహ, తదితరులు

శంషాబాద్ రూరల్, మార్చి 17 : పార్టీ బలోపేతానికి కార్యకర్తలందరూ కలిసికట్టుగా పని చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి కార్తిక్‌రెడ్డి సూచించారు. సోమవారం శంషాబాద్ మున్సిపాలిటీలోని 10వ వార్డుకు చెందిన రాచమల్ల జయసింహ ఆధ్వర్యంలో పలువురు కార్తిక్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ బలోపేతాని కి కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. బీఎస్పీ నుంచి రాజేంద్రనగర్ ఎమ్మెల్యేగా పోటీచేసిన రాచమల్ల జయసిం హ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తోపాటు బీఆర్ఎ స్‌లో చేరినట్లు తెలిపారు. బీఆర్ఎస్‌లో చేరిన ప్పటి నుంచి సైలెంట్‌గా ఉన్న ఆయన పలు వురు నాయకులతో కలిసి కార్తిక్‌రెడ్డిని కలిసి సన్మానించారు.

ఈ సందర్భంగా పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని జయసింహ తెలిపారు. నియో జకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తా మని స్పష్టం చేశారు. శంషాబాద్ మున్సిపా లిటీలో కొందరు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరినా పార్టీకి ఎలాంటి నష్టంలే దని చెప్పారు. ప్రజల బలం బీఆర్ఎస్‌కే ఉందని పేర్కొన్నారు. కార్తిక్‌రెడ్డిని కలిసిన వారిలో పెద్దగండు పవిత్రసాగర్, భాస్కర్, రాజ్‌కుమార్, సందీప్, శ్రావణ్, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

SHADAN COLLEGE OF EDUCATION
Recognized by NCTE, Affiliated to Osmania University, 6-2-978, Khairatabad, Hyderabad. Ph: 040-66669927
Email: scoe_hyd@rediffmail.com
Applications are invited from the eligible candidates for the following posts of **Teaching Faculty** in B.Ed Programme.
1. **FOUNDATION COURSES**
2. **PEDAGOGY OF SCHOOL SUBJECTS**
Educational Qualification: Post Graduate in Arts/ Science/ Social Sciences/ Humanities/ Commerce with M.Ed. 55% and above in both, and qualified in SET/NET/Ph.D.
Eligible candidates for the above posts should send their resume with photocopies of certificates to the above address or email within 10 days.

మాదిగ, వాటి ఉపకులాలకు న్యాయం చేయాలి

ఎమ్మార్పీఎస్ రిలే నిరాహారదీక్షకు మద్దతు తెలుపుతున్న మైలారం భిక్షపతి, తదితరులు

శంషాబాద్ రూరల్, మార్చి 17 : ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించేవరకు అన్ని పోటీ పరీక్షల ఫలితాల ను వాయిదా వేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు మైలారం భిక్షపతి డిమాండ్ చేశా రు. సోమవారం శంషాబాద్ ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి రాచమల్ల చిట్టిబాబు ఆధ్వర్యంలో చేపట్టిన రెండోరోజు రిలేనిరాహార దీక్షను మై లారం భిక్షపతి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మా దిగ 30 ఏండ్ల నుంచి వర్గీకరణ కోసం అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణలో జనాభా ప్రకారం మాదిగ, వాటి ఉపకులాలకు న్యాయం చే యాలన్నారు. అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించి ఉద్యోగాలతో పాటు రాజకీయాల్లో హక్కులు కల్పించాలని కోరారు. వర్గీకరణకు అన్ని వర్గాలు మద్దతు ఉన్నట్లు వివరించారు. కార్య క్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్య క్షుడు మద్దిలేటి, రాష్ట్ర ప్రచార కార్యదర్శిలు రాచమల్ల రమేశ్, మంగళారం రత్నం, రాష్ట్ర కార్యదర్శి రమేశ్, మున్సిపల్ అధ్యక్షుడు రాచ మల్ల రాజు, ఎంఎస్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు సుమన్,నాయకులు కిశోర్, రాజరత్నంతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

మాలల భవిష్యత్తును దెబ్బ తీసేందుకు సీఎం కుట్ర

హిమాయత్ నగర్, మార్చి 17: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను చట్టబద్ధత చేయాలనే ప్రయత్నంను విరమించుకోవాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణ స్వరూప్ డిమాండ్ చేశారు. సోమవారం హిమాయత్ నగర్‌లోని పార్టీ కేంద్ర కార్యాల యంలో ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ.. దళిత కులాల భవిష్యత్తుకు సంబం ధించిన వర్గీకరణపై విస్తృతంగా చర్చ చేయకుండా అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడం సరైన విధానం కాదన్నారు. జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ ఇచ్చిన నివేదిక తప్పుల తడకగా ఉందని, ఎస్సీ వర్గీకరణను అశాస్త్రీయంగా చేస్తే సహించేది లేదన్నారు. మాలల భవిష్యత్తును దెబ్బ తీసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నాడని ఆరోపించారు. రా జ్యాంగ నిబంధనలు పాటించకుండా చట్టం చేస్తే హైకోర్టు, సుప్రీంకోర్టులను ఆశ్రయిస్తా మ న్నారు. సమావేశంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ రాజు, జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షుడు జేఎన్ రావు , రాష్ట్ర కన్వీనర్ గోలి నరేశ్, నగర నేతలు ప్రవీణ్ కుమార్, సుబ్బారావు, రవీంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

త్వరలో ఇందిరానగర్ పైప్‌లైన్ పనులు

బంజారాహిల్స్, మార్చి 17: జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్, సాగర్ సొసైటీ తదితర ప్రాంతాల్లో మంచినీటి కష్టాలు తీర్చేందుకు కొత్త పైప్‌లైన్ పనులను త్వరలోనే ప్రా రంభించనున్నారని కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ తెలిపారు. సోమవారం ఆయన.. జల మండలి జనరల్ మేనేజర్ హరిశంకర్‌ను కలిసి పైప్‌లైన్ పనులపై చర్చించారు. ఈ సం దర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..గత ప్రభుత్వ హయాంలో రూ.42లక్షలను మంజూరు చేసిన బంజారాహిల్స్ రోడ్ నం.14నుంచి టీటీపీ ట్రస్ట్ భవన్ వరకు కొత్తలైన్ పనులకు ట్రాఫిక్ పోలీసుల అనుమతి లేకపోవడంతో పనులు నిలిచిపోయాయన్నారు. ఈ పనులకు అనుమతి వచ్చిందని త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు జలమండలి జీఎం హరిశంకర్ తెలిపార న్నారు. దీంతో పాటు ఫిలింనగర్, పద్మాలయ అంబేద్కర్‌నగర్, బసవతారకంనగర్ ప్రాంతా ల్లో నీటి సరఫరా సమస్యలను పరిష్కరించాలని కోరారు.

నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గం

ఖైరతాబాద్, మార్చి 17: సీఐటీయూ అనుబంధ నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూని యన్ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నిమ్స్ సెక్యూరిటీ కార్యాలయం ఆవరణ లో జరిగిన సమావేశంలో గౌరవ అధ్యక్షులుగా శ్రీనివాసరావు, ఆధ్యక్ష, ప్రధాన కా ర్యదర్శులుగా వెంకటేశ్, ప్రవీణ్, డి ప్యూ టీ సెక్రటరీగా శ్రీనివాస్, చీఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ఊర్మిళ బాలయ్య, న ర్సిం హా, లక్ష్మి, రాధిక, కోశాధికారిగా వెం కటేశులను ఎన్ను కున్నారు. త్వరలోనే నూత న కమిటీతో కలిసి డైరెక్టర్‌ను కలుస్తామని, తమ దీర్ఘకాలిక సమ స్యలను వి వరిస్తామని అధ్యక్షుడు వెంకటేశ్ తెలిపారు.

చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అమలుపై అసెంబ్లీలో చర్చించండి దళిత సంఘాలు..

ఎమ్మెల్యే సాంబశివరావుకు వినతి వినతి పత్రాన్ని అందజేస్తున్న దళిత సంఘాల నేతలు

హిమాయత్ నగర్, మార్చి 17: కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన ఎన్నికల హామీల ను అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించినందున వాటిపై అసెంబ్లీలో చర్చించాలని వివిధ దళిత సంఘాలు సో మవారం వినతి పత్రాలు ఇచ్చారు. హై దర్‌గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్ శాసన సభ ఆవరణలో సీపీఐ శాసన సభ పక్ష నేత కూనంనేని సాంబశివ రావుకు, అం బర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ మేర కు అసెంబ్లీలో చర్చిస్తామని ఎమ్మెల్యేలు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ .. ప్రభుత్వం అమలు చేసిన దళిత బంధు పథకం స్థానంలో అంబేద్కర్ అభయ హస్తం పేరుతో ప్రతి కుటుంబానికి రూ.12 లక్షల ఆర్థిక సహాయాన్ని అంద జేస్తామని చెప్పి.. నేటికి కార్యరూపం దాల్చలేదని, బడ్జెట్‌లో మొక్కుబడిగా ని ధులు కేటాయించి చేతులు దులుపుకు నేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించా రు. ఎస్సీల రిజర్వేషన్‌లను 18 శాతం పెంచుతామని హామీ ఇచ్చి విస్మరించింద న్నారు. ఎస్సీ కార్పొరేషన్‌ను మాల, మాదిగ ,ఉపకులాల కార్పొరేషన్ లుగా విభజిస్తామని చెప్పి పట్టించుకోవడం లేద న్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితు లకు తక్షణ సహాయం, నష్టపరిహారం అం దించడం లేదని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీల సమగ్ర అభివృద్ధిపై అసెంబ్లీలో చర్చించాలని కోరారు. ఈ కార్యక్రమం లో దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) జాతీయ కార్యదర్శి శంకర్, రాష్ట్ర కార్య దర్శి కల్పన, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైబాబా, నగర కార్యదర్శి సు బ్బారావు, మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రాం ప్రసాద్, డీబీఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింహా, శివలింగం తదితరులు పాల్గొన్నారు.

మానవునికి పౌష్టిక ఆహారం ఎంతో అవసరం

వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్

శిక్షణ ముగింపు కార్యక్రమంలో రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ , తదితరులు

వ్యవసాయ యూనివర్సిటీ,(హైదరాబాద్) మార్చి 17 : మాన వుని ఆరోగ్యానికి పౌష్టిక ఆహారం ఎంతో అవసరమని, హైదరాబాద్ రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ అన్నారు. సోమవారం యూనివర్సిటీ పరిధిలోని నాలెడ్జ్ మేనేజ్‌మెంట్ సెంటర్ హాల్లో ఏర్పా టు చేసిన సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ ఫ్యాకల్టీ ట్రైనింగ్ ఇన్ కమ్యూనిటీ సైన్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్ రీసెర్చ్ సెంటర్ 21 రోజుల పాటు నిర్వహిం చిన శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పా ల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవునికి మంచి పౌష్టిక ఆహారం ఎంతో అవసరం ఉందన్నారు. సేంద్రియ ఎరువులతో సాగుచేసిన కూరగాయలు, పళ్లు, తదితర వాటిని ఆహారంలో భాగం చేయాలని ఆయన సూచించారు. సాగులోఎక్కువ దిగుబడి ,ఆదా యం రావాలనే ఉద్దేశంతో పంటలపై అధిక రసాయన ఎరువులు వా డుతున్నారన్నారు. అందువల్ల అనేక దుష్ప్రయోజనాలు సంభవిస్తు న్నాయన్నారు. ఆహారం విషయంలో అనేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు . మనకు అందుబాటులో ఉన్న వాటిలో మేలైనవి ఎంపి క చేసుకోవాలన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన 'మానసిక పోషకా హార నాణ్యతలు వ్యక్తి వికాసంపై ఉండే ప్రభావం' అంశంపై నిర్వహిం చిన ఈ శిక్షణ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల వ్యవసాయ ఉద్యాన విశ్వ విద్యాలయాల బోధన సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉభకాయం వంటి సమస్యలు సర్వసాధారణం అయ్యాయన్నారు. ప్రస్తుత పరిస్థి తుల్లో ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగమన్నారు. రాష్ట్రంలోని వ్యవసాయదారుల్లో 68 శాతం చిన్న సన్నకారు రైతులు ఉన్నారని ఆయన గుర్తు చేశారు. ప్లానింగ్ అండ్ మానిటరింగ్ సెల్ డైరె క్టర్ డాక్టర్ శశికళ మాట్లాడుతూ.. దేశంలో అనేక కుటుంబాల్లో ఇప్ప టికీ పౌష్టికాహార లోపం ఎక్కువగా కనిపిస్తుందని అన్నారు. ఇటువంటి వారికి కౌన్సెలింగ్ చాలా అవసరమని సూచించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ విజయలక్ష్మి, క్యాంప్ సంచాలకులు డాక్టర్ సుప్రజ, కోర్సు నిర్వహణ బాధ్యతలు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ జానకి శ్రీనాథ్, డాక్టర్ స్వరూప రాణి, తదితరులు పాల్గొని పలు సూచనలు చేశారు .

వజ్రపు ఉంగరం చోరీ

వెంగళరావునగర్, మార్చి 17 : ఖరీ దైన వజ్రపు ఉంగరం చోరీకి గురైన ఘ టన ఎస్ఆర్‌నగర్ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ..సైనిక్‌పురికు చెందిన గట్టు నాగేందర్ అఖిల్ ఈనెల 15న రాత్రి 9.30 గంట లకు కుటుంబ సభ్యులతో కలిసి అమీ ర్‌పేట్ సత్యం మాల్‌లోని ఫుడ్ కోర్టులో డిన్నర్‌కు వచ్చారు. టేబుల్ చుట్టూ కు టుంబ సభ్యులతో కలిసి డిన్నర్ చేసేట ప్పుడు..అతనికి అసౌకర్యంగా ఉండటం తో చేతి వేలికి ఉన్న వజ్రపుటుంగరం తీసి టేబుల్‌పై పెట్టాడు. కొద్ది సేపటి తర్వాత చూసుకుంటే ఉంగరం కనిపించలేదు. రూ.1,95,000 విలువ చేసే వజ్రపు ఉం గరం చోరీ అయినట్లు గ్రహించిన బాధి తుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

శంషాబాద్ రూరల్, మార్చి 17 : గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరి ధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం.. శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న జాతీయ ర హదారి బ్రిడ్జి కింద ఓ వ్యక్తి పడిఉన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘ టనా స్థలానికి చేరుకుని పరిశీలించగా స దరు వ్యక్తి మృతి చెందినట్లు గుర్తించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టు మార్టం నిమిత్తం నగరంలోని ఉస్మాని యా దవాఖానకు తరలించారు. మృతుడి వయస్సు 35 నుంచి 40 సంవత్సరాలు ఉంటుందన్నారు. ఎవరైనా గుర్తిస్తే పోలీ సులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పెండ్లి చేసుకుంటానని మోసం..

వెంగళరావునగర్, మార్చి 17 : ప్రేమించానని, పెండ్లి చేసు కుంటానని నమ్మించి.. పలుమార్లు లైంగికదాడికి పాల్పడి మోసం చేసిన ప్రియుడిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచే సుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. అమీర్‌పేట్‌లోని ఓ ల్యాబ్‌లో నాలుగేళ్ళ క్రితం రిసెప్షనిస్ట్ గా ఓ యువతి (22) పని చేసింది. అదే ల్యాబ్‌లో ఏపీ, విశాఖపట్నానికి చెందిన శివకోటి పవన్ కుమార్ డెంటల్ టెక్నీషియన్‌గా పనిచేసేవాడు. రెండు నెలల తర్వాత ప్రేమిస్తున్నానని చెప్పిన ప్రియుడి ప్రేమను ఆమె అంగీకరించిం ది. పెండ్లి చేసుకుంటానని నమ్మించి పలుమార్లు లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ క్రమంలో పెండ్లి చేసుకుందా మని ఆ యువతి కోరగా.. దాటవేస్తూ వచ్చాడు. ఇటీవల నిల దీయగా పెండ్లి చేసుకోనని చెప్పాడు. దీంతో పవన్ కుమా ర్ చెల్లి, అతని బావతో మాట్లాడి పెద్దల సమక్షంలో పంచాయితీ చేపట్టగా పెండ్లి చేసుకుంటానని.. అయితే ఐదేండ్లు ఆగు.. అప్పుడు ఆలోచించుకుని చెప్తానన్నాడు. ఆ తర్వాత నిన్